క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట : శ్రీక్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షుడు ఓంప్రకాశ్ ఆచారి ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, కమిటీ సభ్యులు హనుమయ్య, నిజాం, సైదులు, రామణాచారి, కిరణ్, విక్రమ్, నిర్మల, త్రైత్రశ్రీ, అక్షయ, శశిరేఖ, రోహిణి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



గీసుకొండ : మండల పరిధిలోని కీర్తినగర్‌లో ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో ఫాదర్ కొలంబో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికల్ జనరల్ ఆస్పత్రి నిర్వాహకులు శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని బీఆర్‌ఎస్ నాయకుడు సుంకరి శివ ప్రారంభించారు. పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మెండు కమలాకర్, కొండ రాధ, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఇమ్మడి శ్యామ్ బాబు, శ్రీనివాస్, చల్లా కుమార్ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలో కొత్తగా సీసీ రోడ్డు నిర్మించిన క్రమంలో ప్రధాన చౌరస్తాలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని, ఆర్ అండ్ బీ శాఖ జిల్లా ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. రోడ్డు నిర్మించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరగకముందే ప్రధాన కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన చాపర్తి సాంబలక్ష్మి ఇటీవల ఆటో ఢీకొన్న ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందగా బాధిత కుటుంబానికి రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ శనివారం రూ.5 వేల సాయం అందజేశారు. ఈ మేరకు ఆయన నగదును సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు కర్ణకంటి రామ్మూర్తి, ముల్కు సత్యనారాయణ, కోట రాంబాబు, పసుల సంపత్, రజక సంఘం నాయకులు చాపర్తి మల్లయ్య, సాంబయ్య ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.

పరామర్శ



ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, వేజెళ్ల కిషన్‌రావు, పులిగిల్ల యాదగిరి శనివారం పరామర్శించారు. తొలుత పుల్లయ్య చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు హన్మంతరావు, నద్దునూరి కోటి, మల్లంపాటి శ్రీధర్, చెల్పూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దళిత సమాజ ఉన్నతే ధ్యేయం

నర్సంపేట : దళిత సమాజ ఉన్నతే ధ్యేయంగా సమాజంలోని ప్రతీఒక్కరూ కృషి చేయాలని డీబీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్మడి బాబు కోరారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల యోగక్షేమాలు, దళిత సమాజ అభివృద్ధి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలని చెప్పారు. దళితులకు రాజ్యాధికారం, మహిళా రిజర్వేషన్లు, తదితరాల కోసం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చివరి శ్వాస ఉన్నంత వరకు పాటుపడ్డారని తెలిపారు.

నేడు మెపా కమిటీ ఎన్నిక

నర్సంపేట : నేడు ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) డివిజన్ కమిటీని నేడు (ఆదివారం) ఎన్నుకోనున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ కన్వీనర్ యాదగిరి తెలిపారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ హాజరవుతారని తెలిపారు.

‘నర్సంపేట కథలు’ గర్వించదగ్గ పుస్తకం

● లీడ్ లైబ్రెరీ వ్యవస్థాపకుడు రవికుమార్



రవికుమార్‌కు పుస్తకాన్ని అందజేస్తున్న అనిల్‌కుమార్

నర్సంపేట : ‘నర్సంపేట కథలు’ పుస్తకం ప్రజలు గర్వించదగ్గ పుస్తకమని లీడ్ లైబ్రెరీ వ్యవస్థాపకుడు, ప్రముఖ కవి కాసుల రవికుమార్ తెలిపారు. విద్యుత్‌శాఖ ఏఈ, రచయిత మొగిలి అనిల్‌కుమార్ రెడ్డి రాసిన ‘నర్సంపేట కథలు’ పుస్తకాన్ని లీడ్ లైబ్రెరీ అండ్ లిటరరీ సెంటర్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డిని రవికుమార్ అభినందించి మాట్లాడారు. ‘నర్సంపేట కథలు’ అద్భుతమైన కల్పనా చాతుర్యం కలిగిన పుస్తకమని చెప్పారు. పుస్తకం మొదట భాగంలో పది కథలు, రెండో భాగంలో రచయిత జ్ఞాపకాలు కథలుగా ఉన్నాయని తెలిపారు. మొదటి భాగంలో కథల కేంద్రం నర్సంపేట అయినా అవి కల్పనతో కూడినవని చెప్పారు. జ్ఞాపకాల్లో మాత్రం పుట్టి పెరిగిన నర్సంపేటతో ఉన్న అనుబంధాన్ని గురించి అనేక కోణాల్లో రాశారని కొనియాడారు. సంపుటిలో చెప్పని కథలన్నిటిలోనూ మంచి సస్పెన్స్ ఉందన్నారు. కథల్లో రచయిత తీసుకున్న వస్తువు, ఆ వస్తువును కథగా మలచిన విధానం చాలా బాగుందని చెప్పారు. ఈ కారణంగానే కథలన్నిటిలోనూ చాలా హృద్యమైన పఠనీయతా గుణం ఉందని వివరించారు. రచయిత భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు. కవులు, రచయితలు సమాజాన్ని చైతన్యవంతం చేసే దిశగా రచనలు సాగించాలని చెప్పారు.

ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా..

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి : నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. మండలంలోని మైలారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు భీమారెడ్డి శనివారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, నాయకులు గబ్బెట బాబు, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర మల్లయ్య, బీరం వెంకట్‌రెడ్డి, దేదావత్ రమా, మద్దెల వెంకటేశ్, కందుకూరి కృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించండి



సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

నల్లబెల్లి : కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై దృష్టి సారించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి హితవు పలికారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల, ప్రజల నిరసనపై కాంగ్రెస్ నాయకులకు ఉలికిపడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనుల నిధులు ల్యాప్స్ అయితే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లే శివాజీ, సట్ల శ్రీనివాస్ గౌడ్, జన్ను జయరావు, క్యాతం శ్రీనివాస్, నన్నే సాహెబ్, గుమ్మడి వేణు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతికి ఏర్పాట్లు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతికి ఏర్పాట్లు చేయాలని దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, కోకన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్, గుంటి వీరప్రకాశ్ కోరారు. ఈ మేరకు వారు మున్సిపల్ కార్యాలయంలో అధికారికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో వెంకటేశ్వర్లు, ప్రణయ్‌దీప్, వీరప్రకాశ్ మాట్లాడారు. పట్టణంలో 134వ జయంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి రంగులు వేయడంతోపాటు పరిసరాలను శుభ్రం చేయాలని చెప్పారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలతోపాటు సీనియర్ సిటిజన్స్, మహిళా సంఘాలు, కార్మిక సంఘాలు పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ, మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యుడు గంజి లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యోగ సంఘ అధ్యక్షుడు ధార గణేశ్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

● మద్యం స్వాధీనం, ముగ్గురిపై కేసు



స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి గ్రామంలోని పలు బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.75 వేల 950 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. రంగు రాజు ఇంట్లో రూ.26 వేల 270, గిన్నె ప్రభాకర్ ఇంట్లో రూ.34 వేల 930, బలభద్ర రామోజీ ఇంట్లో రూ.14 వేల 750 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపైనా కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న మద్యాన్ని స్థానిక పోలీసులకు అప్పగించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ సార్ల రాజు, ఎస్సై నజీర్ పాషా, స్థానిక ఏఎస్సై విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



విద్యార్థులతో క్లబ్ అధ్యక్షురాలు, తదితరులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వరంగల్‌కు చెందిన వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, టిఫిన్స్ బాక్స్‌లు, తదితర మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు పుల్లూరి సుమతి మాట్లాడారు. విద్యార్థులకు భవిష్యత్‌లోనూ తోడ్పాటు అందిస్తామని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, నాగరాజు, క్లబ్ సెక్రెటరీ జ్యోతి, ట్రెజరర్ కల్పన, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

‘బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓట్లడిగే హక్కులేదు’

ఐనవోలు : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓట్లడిగే నైతిక హక్కులేదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని పంథిని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేమి లేదన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకైన భారత దేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన బీజేపీ ఉద్యోగాల కల్పనలో విఫలమైందన్నారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలు ప్రశ్నించే ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐను ఉసిగొల్పి ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తోందని చెప్పారు. సమావేశంలో నాయకులు శ్రీపాద సతీష్, అనిల్, సమ్మెట రాజు, పంథిని ఉపసర్పంచ్ మహేందర్, మల్లేశం, ఉప్పు నూతల సమ్మయ్య, యువజన నాయకులు గుర్రపు నిఖిల్, మదూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఐనవోలు : మండలంలోని పంథిని గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బండి శ్రీనివాస్ అలియాస్ కంకర శ్రీను కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ శనివారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఐనవోలు : మండలంలోని వివిధ సబ్‌స్టేషన్ల పరిధిలో చెట్టు కొమ్మల తొలిగింపు, లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఏఈ శివకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఐనవోలు, వెంకటాపూర్ గ్రామాల వ్యవసాయ బోర్లకు, సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు ఒంటిమామిడిపల్లి, వెంకటాపూర్ గ్రామాల వ్యవసాయ బోర్లుకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఘనంగా బోనాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లిలో గౌడ కులస్తులు శ్రీ కంఠమహేశ్వర స్వామికి శనివారం రాత్రి ఘనంగా బోనాలు సమర్పించారు. తొలుత స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు మర్థ సురేశ్ ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో పుర వీధుల మీదుగా డప్పుచప్పుళ్ల నడుమ ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్, జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు, నాయకులు మచ్చి రాజు, మద్దెల సాంబయ్య, జూలూరి హరిప్రసాద్, కందుల శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోకుదెబ్బ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



నర్సంపేట : పట్టణంలోని శాంతినగర్, టీచర్స్ కాలనీలోని శ్రీమాతంగి రాజశ్యామల నాగ అమృత లింగేశ్వర పంచాయతన ఆలయంలో అర్చకులు వెన్నంపల్లి నిశాంత్‌శర్మ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంతోత్సవాల్లో భాగంగా శ్రీచక్రార్చన పూజ నిర్వహించగా వికాస తరంగిణి నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో శ్రీ లలిత పారాయణం, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం శ్రీవెంకట సత్యనారాయణ శర్మ భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షుడు కృష్ణారావు, రంగనాథస్వామి, శ్రీధర్, మెరుగోజు రేణుక, సీపాన పద్మ, శ్యామల, స్వరూప, మనెమ్మ, కల్పన పాల్గొన్నారు.


ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



రవి (ఫైల్)

నల్లబెల్లి : ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రంగాపురంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై రామారావు కథనం ప్రకారం.. రంగాపురం గ్రామానికి చెందిన బూమ రవి (40) కుటుంబ సభ్యులతో కలిసి బతుకుదెరువు కోసం రెండేళ్ల క్రితం ములుగు జిల్లాలోని మేడారానికి వలస వెళ్లాడు. జాతర సమీపంలో షాపు ఏర్పాటు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసై అనారోగ్యం బారిన పడ్డాడు. మద్యపానాన్ని మానుకోవాలని వైద్యులు సూచించినా నిర్లక్ష్యం చేశాడు. ఉగాది పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి రంగాపురం గ్రామానికి చేరుకున్నారు. ఈ క్రమంలో రెండ్రోజులుగా మద్యం తాగుతుండడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో రవి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి



రవికిరణ్ (ఫైల్)

నెక్కొండ : ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. మండలంలోని గొల్లపల్లికి చెందిన నాగపురి రవికిరణ్ (22) ఓ యువతిని ప్రేమించాడు. పెళ్లి చేసుకునే ఉద్దేశ్యంతో ఆమెను కొద్ది రోజుల క్రితం తన ఇంటికి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో సదరు యువతి రవికిరణ్ ఇంట్లోనే ఉంటుండడంతో కుటుంబ కలహాలు చోటు చేసుకున్నాయి. దీంతో రవికిరణ్ మనస్తాపానికి గురై ఈనెల 12న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. రవికిరణ్‌ను అతడి తల్లి, స్థానికులు 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సదరం క్యాంపును వినియోగించుకోవాలి

నర్సంపేట రూరల్/ఖానాపురం : ఈనెల 15న నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో నిర్వహించతలపెట్టిన సదరం క్యాంపును అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, పింఛన్ విభాగం అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పరమాత్మ శనివారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాంపు ఏర్పాటు చేసినట్టు వారు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నర్సంపేట, చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ, గీసుగొండ మండలాలకు చెందిన దివ్యాంగులతోపాటు వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కింద స్లాట్ బుక్ చేసుకున్న ఆర్థో, లోకోమోటర్, హియరింగ్ ఇంపెయిర్డ్ సంబంధిత దివ్యాంగులు ఉదయం 10 గంటల వరకు స్లాట్ రసీదు, డాక్టర్ చిట్టీలు, ఎక్స్‌రే రిపోర్ట్, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్‌లు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో వెంట తెచ్చుకోవాలని నర్సంపేట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, పింఛన్ల విభాగం అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పరమాత్మ సూచించారు.

నైపుణ్యంతో అద్భుతాలు సృష్టించొచ్చు

● ఏసీపీ కిరణ్‌కుమార్



ఏసీపీని సత్కరిస్తున్న చైర్మన్ రాజేందర్‌రెడ్డి

నర్సంపేట : విద్యార్థుల్లోని నైపుణ్యాలకు పదును పెడితే అద్భుతాలు సృష్టించొచ్చని స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని శ్రీ అభ్యాస్ హైస్కూల్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువు ఒక్కటే నేర్పించడం వల్ల పరిపూర్ణమైన విజ్ఞానాన్ని పొందలేరని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విజ్ఞాన సంగ్రహణ పరిధి పెరుగుతుందని, తద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించి పదును పెడితే అద్భుతాలను సృష్టించే సృష్టికర్తలవుతారని తెలిపారు. విజ్ఞాన దాహాన్ని తీర్చే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చదువులకే పరిమితం చేయకుండా కరాటే, యోగా, కర్రసాము, ఆర్చరీ, కోలాటం, సంగీతం, తదితరాల్లో శిక్షణ ఇప్పిస్తూ అన్ని రంగాల్లో ఉన్నతులుగా ఎదిగే దిశగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీపీ కిరణ్‌కుమార్‌కు చైర్మన్ రాజేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నరహరి స్వాతి రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కుమార్, ఏఓ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి

● రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, నాయకులు

గీసుకొండ : రైతులు పండించిన పంట ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 26న అబ్బనికుంటలో నిర్వహించనున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రైతు సదస్సుకు సంబంధించిన కరపత్రాలను మండలంలోని కోనాయమాకులలో శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర కల్పించలేని దుస్థితి నెలకొందని ఆందోళన వెలిబుచ్చారు. సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి అవగాహన కల్పించి మద్దతు ధర సాధన, ఇతర సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్మించనున్నట్టు తెలిపారు. సదస్సుకు హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ యాదగిరి అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మోకిడే వీరయ్య, ఓదెల రాజయ్య, తిప్పారపు రాజు, లడే సమ్మారావు, శంకర్‌రావు, బరుపటి రవీందర్ పాల్గొన్నారు.

‘కావ్య గెలుపునకు కృషి చేయండి’



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయక్

పర్వతగిరి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన కడియం కావ్య గెలుపునకు శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు మంద కృష్ణ మాటకు కట్టుబడి ఉండరని చెప్పారు. వర్ధన్నపేట నుంచి మంద కృష్ణ పోటీ చేసినప్పుడు ఆయనకు దళితుల ఓట్లు ఎన్ని పడ్డాయో గుర్తు చేసుకోవాలని సూచించారు. బీఆర్‌ఎస్ నుంచి బీజేపీకి వలస పోయిన అరూరి రమేశ్‌కు నియోజకవర్గంలో దళితుల బలం పూర్తిగా తెలుసన్నారు. కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. సమావేశంలో ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొబ్బెట నర్సయ్య, మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, సీనియర్ నాయకులు మాసాని యాకూబ్, తాళ్ల రమేశ్, జిల్లా కనకయ్య, దండేపల్లి సైదులు, కనక రాజు, దామెర సదయ్య, బొట్ల కుమారస్వామి, కందికట్ల సైకిలాబ్‌బాబు, మంకల శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమా..?



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రావు, నాయకులు

ఖానాపురం : అభివృద్ధి పనులపై ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నిసార్లు సమీక్ష చేశారనే విషయమై చర్చకు సిద్ధమా? అని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జీఓల గురించి తెలియని నాయకులు కాంగ్రెస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షం చేసే నిరసనలపై నాయకులు అభివృద్ధి పరంగా స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విమర్శలున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో జీఓ నంబర్ 369 ద్వారా రూ.7.22 కోట్లు, జీఓ నంబర్ 384 ద్వారా రూ.17 కోట్లు, జీఓ నంబర్ 452 ద్వారా రూ.18.95 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పనులను రద్దు చేయిస్తున్నారని చెప్పారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, ఓడీసీఎంఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బాలు, సదర్‌లాల్, మౌలానా, అశోక్, శైలజ, పూల్, రామస్వామి, సుధాకర్, బాలు, సోమయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నల్లబెల్లి : గత ప్రభుత్వ హయాం మంజూరైన అభివృద్ధి పనుల టెండర్ దక్కించుకుని అగ్రిమెంట్ పూర్తి చేసుకున్న కాంట్రాక్టర్లు వెంటనే పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లు పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీ పనులను అడ్డుకుంటోందని బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు పూలతో నిరసన కార్యక్రమాలు చేపట్టడాన్ని ఖండించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, నాయకులు పురుషోత్తం సురేశ్, పెంతల కొమురారెడ్డి, భావ్‌సింగ్, జెట్టి రామ్మూర్తి, ఎరుకల రవీందర్, బత్తిని మల్లయ్య, వద్లూరి రమేశ్, పోగుల కుమారస్వామి, కృష్ణ, ఇమ్మడి కుమారస్వామి, మధు, రఘుపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.